ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.15.11.2024 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జన జాతీయ గౌరవ్ దివస్, భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్‌లోని జమూయిని సందర్శిస్తారు.
2. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల వల్ల, రానున్న రోజుల్లో భారత్ అత్యుత్తమ గేమింగ్ జోన్ గా ఆవిర్భవిస్తుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ ప్రత్యేక కార్యదర్శి నీర్జా శేఖర్ పేర్కొన్నారు.
3. ఈ రోజు గురునానక్ దేవ్ జీ 555వ జయంతిని దేశ విదేశాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.
4. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఈ రోజు చివరి టీ20 మ్యాచ్ జోహన్నెస్‌బర్గ్ లోని వాండరర్స్ స్టేడియంలో జరుగుతుంది.

----------------------

**PM-JANJATIYA**

జన జాతీయ గౌరవ్ దివస్, భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్‌లోని జమూయిని సందర్శిస్తారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా గౌరవార్థం

స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని గిరిజన ప్రజల అభివృద్ధికి 6 వేల 640 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమమాన్ని ఆకాశవాణి-ఢిల్లీ ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి FM గోల్డ్, ఇంద్రప్రస్థ ఆకాశవాణి లైవ్ న్యూస్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేస్తాయి. ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (PM-JANMAN) కింద నిర్మించిన 11 వేల ఆవాస్ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. 23 మొబైల్ మెడికల్ యూనిట్లను, ధర్తి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ క్రింద అదనపు మొబైల్ మెడికల్ యూనిట్లను కూడా ప్రారంభిస్తారు. గిరిజనుల జీవనోపాధిని ప్రోత్సహించడానికి 300 వన్ ధన్ వికాస్ కేంద్రాలను, గిరిజన విద్యార్థుల కోసం 10 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా, జబల్‌పూర్‌లో రెండు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంలు, జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్, సిక్కింలోని గ్యాంగ్‌టక్‌లో రెండు గిరిజన పరిశోధనా సంస్థలను కూడా ప్రారంభిస్తారు. గిరిజన ప్రాంతాలలో అనుసంధానతను మెరుగుపరచడానికి 500 కిలోమీటర్ల కొత్త రోడ్లకు PM జన్మన్ కింద కమ్యూనిటీ హబ్‌లుగా పనిచేసేందుకు 100 బహుళ ప్రయోజన కేంద్రాలకు, 25 అదనపు ఏకలవ్య ఆదర్శన గురుకుల పాఠశాలలకు కూడా మోదీ శంకుస్థాపన చేస్తారు.

**NSD**

---------------------------------

**గేమింగ్-నిరజా శేఖర్:**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల వల్ల, రానున్న రోజుల్లో భారత్ అత్యుత్తమ గేమింగ్ జోన్ గా ఆవిర్భవిస్తుందని కేంద్ర సమాచార ప్రసార శాఖ ప్రత్యేక కార్యదర్శి నీర్జా శేఖర్ అన్నారు. హైదరాబాద్ లో జరుగుతున్న ఇండియా గేమ్ డెవలప్మెంట్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ  నిర్జా శేఖర్ - దేశంలో గేమింగ్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. గెమింగ్, వినోద్ రంగాలకు సంబంధించి పలు అంశాలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేమింగ్ జోన్ల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. అనంతరం నీర్జా శేఖర్ విలేకారులతో మాట్లాడుతూ, గేమింగ్ జోన్ల వల్ల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందన్నారు. దేశంలోని పెద్ద సంస్థలతో సహా అంతర్జాతీయ సంస్థలు కూడా ఇక్కడ గేమింగ్ జోన్ లను ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు.

**MSL**

------------------------------

# GURU NANAK JAYANTI

ఈ రోజు గురునానక్ దేవ్ జీ 555వ జయంతి, గురుపురబ్ ను దేశ విదేశాల్లో మతపరమైన భక్త శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మొదటి సిక్కు మత గురువు గురువు గురునానక్  దేవ్ జీ జన్మదినం సందర్భంగా ఈ గురుపురబ్ ను జరుపుకుంటారు.

**NSD**

------------------------

**PREZ VICE PREZ - GURU NANAK**

గురునానక్ ప్రకాష్ పర్వ్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ, విదేశాల్లోని భారతీయులందరికీ, ముఖ్యంగా సిక్కు సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ జీ ప్రేమ, విశ్వాసం, సత్యం, త్యాగాన్ని చాటి చెప్పారని, ఆయన బోధనలు ప్రజలను నైతికత వైపు నడిపిస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు. సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తూనే జ్ఞానాన్ని, పరిత్యాగాన్ని పొందేందుకు ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని గురు దేవ్ జీ అందరినీ ప్రేరణ కల్పించారని ముర్ము అన్నారు.

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ గురునానక్ జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ ఆధ్యాత్మిక సాఫల్యం, సమానత్వం, కరుణ, మానవాళికి సేవ చేసే మార్గంలో ప్రజలను మార్గనిర్దేశం చేశారని ధన్ కర్ అన్నారు.

**NSD**

-----------------------------------

**KARMAYOGI:**

నేషనల్ లెర్నింగ్ వీక్ కర్మయోగి సప్తాహ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, ఇది దేశ వ్యాప్తంగా ఉన్న కర్మయోగులను ఏకతాటి పైకి తీసుకొచ్చిందని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన కర్మయోగి సప్తాహోత్సవ వేడుకలో డాక్టర్ జితేందర్ సింగ్ ప్రసంగించారు. జాతీయ అభ్యాస వారోత్సవాల ఆలోచన ప్రధానమంత్రి నరేంద్రమోదీ నుండి వచ్చిందని అన్నారు. నేర్చుకునే ప్రక్రియను కొనసాగించాలని అన్నారు. కెపాసిటీ బిల్డింగ్ కమీషన్ ఛైర్మన్ ఆదిల్ జైనూల్ భాయ్

మాట్లాడుతూ... iGOT ప్లాట్‌ఫారమ్‌లో వెబ్‌నార్లు, వర్క్ షాప్‌లు, యోగ్యత-అనుసంధాన అభ్యాసం ద్వారా, శ్రామిక శక్తి జీవితకాల అభ్యాసానికి మార్గం సులభమైందని అన్నారు.

**NSD**

**-----------------------------**

**DELHI SCHOOLS**

పెరుగుతున్న కాలుష్య స్థాయిల కారణంగా, ఢిల్లీలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు ఈ రోజు నుండి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తారని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి తెలిపారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (GRAP) మూడవ దశ ఈ ఉదయం నుండి ఢిల్లీ-NCR లో అమల్లో ఉంటుందని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (CAQM) ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**NSD**

-------------------------------

**CRICKET - IND SA T20I**

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఈ రోజు నాల్గవది, చివరి టీ20 మ్యాచ్ జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 8:30 గంటలకు ప్రారంభం అవుతుంది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. మొదటి టీ 20 మ్యాచ్ లో భారత్ 61 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. రెండో టీ20లో దక్షిణాఫ్రికా మూడు వికెట్ల తేడాతో

భారత్ ను ఓడించింది. మూడో మ్యాచ్‌లో భారత్ 11 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది.

**NSD**

---------------------------------

## IMRAN KHAN- PAKISTAN

పాకిస్తాన్ తోషాఖానా-II కేసులో తమను నిర్దోషులుగా విడుదల చేయాలంటూ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీ చేసిన అభ్యర్థనలను ఆ దేశ కోర్టు తిరస్కరించింది. సెంట్రల్ ఇస్లామాబాద్‌లోని ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ సందర్భంగా న్యాయమూర్తి, ఈ అభ్యర్థనలను తిరస్కరిస్తూ, వచ్చే సోమవారం వారిపై అధికారికంగా అభియోగాలు నమోదు చేయనున్నట్లు ప్రకటించారు. ఇమ్రాన్, అతని భార్య అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వ కానుకలను తమ వద్ద ఉంచుకొని విక్రయించారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ కొట్టి వేస్తూ... తాము ఎటువంటి తప్పు చేయలేదని పేర్కొంది. 2022లో అవిశ్వాస తీర్మానం ద్వారా ఇమ్రాన్ ప్రభుత్వం తొలగించినప్పటి నుండి ఖాన్ డజన్ల కొద్దీ కేసుల్లో చిక్కుకున్నారు. ఒక సంవత్సరం పాటు కస్టడీలో ఉన్నారు.

**NSD**

-------------------------

## MIZORAM - DoNER MINISTER

గత దశాబ్దంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈశాన్య ప్రాంతం గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. మిజోరాం రాజధాని ఐజ్వాల్‌లో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ... ఈశాన్య ప్రాంతాన్ని భారత ఆర్థిక వ్యవస్థ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే NDA ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**NSD**

--------------------------

**15.11.2024**

**PM-JANJATIYA**

Prime Minister Narendra Modi will visit Jamui in Bihar today to mark the commemoration of Janjatiya Gaurav Divas and the beginning of the 150th birth anniversary celebrations of Bhagwan Birsa Munda. On this occasion, the Prime Minister will unveil a commemorative coin and postal stamp in honor of Bhagwan Birsa Munda. Mr Modi will also inaugurate and lay the foundation stone for development projects worth over six thousand 640 crore rupees for the development of tribal communities in rural and remote areas.

The Prime Minister will participate in the Grih Pravesh of 11 thousand Awas built under Pradhan Mantri Janjati Adivasi Nyaya Maha Abhiyan (PM-JANMAN). Mr. Modi will also inaugurate 23 mobile medical units and 30 launched under PM-JANMAN and additional mobile medical units under Dharti Aaba Janjatiya Gram Utkarsh Abhiyan to enhance healthcare access in tribal areas. Prime Minister will inaugurate 300 Van Dhan Vikas Kendras to promote tribal entrepreneurship and support livelihood and 10

Eklavya Model Residential Schools for tribal students. Two Tribal Freedom Fighters' Museums in Chhindwara and Jabalpur in Madhya Pradesh and two Tribal Research Institutes in Srinagar, Jammu and Kashmir, and Gangtok in Sikkim will also be inaugurated. The Prime Minister will lay the foundation stone of 500 kilometres of new roads to improve connectivity in tribal regions and 100 Multi-Purpose Centres to act as community hubs under PM JANMAN. Mr Modi will also lay the foundation stone of 25 additional Eklavya Model Residential Schools.

The Janjatiya Gaurav Divas is celebrated every year on 15th of November to mark the birth anniversary of Bhagwan Birsa Munda. The day is celebrated to honor the contributions of tribal communities in the country's freedom struggle. This occasion highlights the important role of tribal groups in preserving India’s heritage and advancing its progress. The tribal communities played a vital role in country’s freedom struggle, with movements like those led by the Santhals, Tamars, Kols, Bhils, Khasis, and Mizos, among others.

**CB/Bhupendra/Bhanu/0354**

**SHUKLA MP-I**
**15.11.2024**
**PREZ VICE PREZ - GURU NANAK**

President Droupadi Murmu has greeted fellow-citizens on the occasion of Prakash Parv of Guru Nanak. In her message, the President extended her greetings and wishes to all Indians living in India and abroad, especially Sikh community. She said that Guru Nanak emphasizes love, faith, truth and sacrifice and his teachings guide people towards moral ethics. President Murmu said Guru Nanak established the practice of Community Kitchen, known as Langar, and advocated brotherhood. She said he inspired all to follow the path of spirituality to attain knowledge

and renunciation while fulfilling their social responsibilities.

Vice President Jagdeep Dhankhar also extended greetings to the people on the 555th birth anniversary of Guru Nanak. Mr Dhankhar said his life stands as a beacon of enlightenment, guiding people towards a path of spiritual fulfillment, equality, compassion, and service to humanity. He urged people to reaffirm their commitment to Guru Nanak's timeless wisdom and rededicate themselves to the principles of truth, harmony, and the unity of all beings.

**CB/SUPARNA/0400**

**SHUKLA MP-I**
**15.11.2024**
**DELHI SCHOOLS**

Due to rising pollution levels, all primary schools in Delhi will shift to online classes from today until further directions. Delhi Chief Minister Atishi informed this in a social media post. The decision has been taken following announcement by Commission for Air Quality Management (CAQM) that stage-3 of the Graded Response Action Plan (GRAP) will be in force in Delhi-NCR from this morning.

**CB/RAHISUDDIN/AKSHIT/0403**

**SHUKLA MP-II**
**15.11.2024**
**CRICKET - IND SA T20I**

In Cricket, India will take on hosts South Africa in the fourth and final T20 International at Wanderers Stadium in Johannesburg this evening. The match is scheduled to begin at

8:30 PM Indian Standard Time. India leads the four-match series 2-1. In the opening game, the Men in Blue defeated the Proteas by 61 runs. In the second T20, South Africa beat the visitors by three wickets. In the third match, India defeated South Africa by 11 runs in a high-scoring game, ensuring that they cannot lose the series from here.

**MANIK/NET/0410**

**SHUKLA MP-I 15.11.2024**

**GURU NANAK JAYANTI**

Guru Nanak Jayanti or Gurpurab is being celebrated with religious fervour across India and the world today. It marks the birth of the first Sikh Guru, Guru Nanak Dev Ji, who laid the foundation of Sikhism. This year marks the 555th birth anniversary of Guru Nanak Dev Ji. On this day, devotees around the world offer prayers.

**(NANAK SONG)**

Various Sources/0421

**IMRAN KHAN- PAKISTAN**

A court in Pakistan today rejected former Prime Minister Imran Khan and his wife Bushra Bibi's acquittal requests in the Toshakhana-II case. During the hearing Special Judge of Central Islamabad, rejecting the acquittal requests, announced that charges would be formally framed against them on Monday next week. Imran and his wife were accused of retaining and selling state gifts in violation of government rules when he was in power. However, Pakistan Tehreek-e-Insaf (PTI) has denied the charges, saying they were not involved in any wrongdoing. Khan has been implicated in dozens of cases since his government was dismissed

through a no-confidence motion in 2022. He has been kept in custody for over a year.

**<><>PAYAL/NET/1724**

**MIZORAM - DoNER MINISTER**

In Mizoram, Union DoNER Minister Jyotiraditya Scindia said that the North East Region has witnessed significant development in the last decade under the leadership of Prime Minister Narendra Modi. Speaking to media persons in Aizawl today, DoNER Minister said that the focus of the NDAgovernment is to transform the North East as a growth engine of the Indian economy. He said that the North East being the entry point of all Southeast Asian countries into the Indian sub-continent, the North East must play an important role in the dynamics of India's growth. He said that today there are 17 airports in the North East and all states in the region will be connected by railways in the near future. The Minister said that Mizoram has the potential for tremendous growth in the areas of tourism, wildlife, sports, bamboo, horticulture and agriculture, hydro-power, telecom and in many other areas. The Minister arrived in Aizawl today for a one-day visit to review various projects in the state under the schemes of DoNER.

**<>GIN GANGTE/ IMPHAL/MAIL/1758 HRS**